**Eenadu**

# నేడే డీఎస్సీ ప్రకటన

- **7,729 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ**
- **ఆన్‌లైన్‌లో పరీక్షలు డిసెంబరు 6 నుంచి జనవరి 2 వరకు**
- **షెడ్యూల్ విడుదల**

**ఈనాడు, అమరావతి:** డీఎస్సీ షెడ్యూల్‌ను గురువారం విజయవాడలో మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. ప్రభుత్వ, జడ్పీ, ఎంపీ, పురపాలిక, గిరిజన, బీసీ సంక్షేమశాఖ, ఆదర్శ పాఠశాలల పోస్టులు మొత్తం కలిపి 7,729 భర్తీ చేయనున్నారు. వీటికి శుక్రవారం ప్రకటన విడుదల కానుంది. ఈసారి నిరుద్యోగులకు వయోపరిమితిని 42 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంపు చేసినట్లు మంత్రి ప్రకటించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతులకు రెండేళ్ల చొప్పున పెంపు చేశారు. ఈ ఏడాది మార్చి వరకు ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుని పోస్టులను ప్రకటించినట్లు మంత్రి గంటా వెల్లడించారు. మూడు పర్యాయాలు షెడ్యూల్‌ను ఇచ్చి ప్రకటన విడుదల చేయనందుకు నిరుద్యోగులు క్షమించాలని కోరారు. ఈసారి తప్పకుండా ప్రకటన ఇస్తామని వెల్లడించారు. డీఎస్సీ పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించనున్నారు. పీజీటీ, ప్రిన్సిపల్, మ్యూజిక్, క్రాఫ్ట్, ఆర్ట్, డ్రాయింగ్, ఎస్జీటీలకు పరీక్షా సమయం మూడు గంటలు, మిగతా పరీక్షలకు రెండున్నర గంటలు సమయం ఇవ్వనున్నారు. వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఈ కేసు పెండింగ్‌లో ఉన్నందున ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు పీఈటీ నియమాక పరీక్ష నిర్వహించనున్నారు.

### పోస్టుల వారీగా పరీక్షలు ఇలా..

- ఎస్జీటీ పోస్టులకు డీఎస్సీ, ఉపాధ్యాయ అర్హత(టెట్) కలిపి 100 మార్కులకు నిర్వహించనున్నారు.
- మ్యూజిక్ పోస్టులకు డీఎస్సీలో రాత పరీక్షకు 70 మార్కులకు ఉంటుంది. మ్యూజిక్ నైపుణ పరీక్షకు 30మార్కులు
- టీజీటీ, పీజీటీ పోస్టులకు ఆంగ్ల స్క్రీనింగ్ పరీక్ష ఉంటుంది. ఇందులో ఓసీ, బీసీ అభ్యర్థులు 60% ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతులకు 50% మార్కులు వస్తేనే మిగతా సమాధానాలను పరిగణలోకి తీసుకుంటారు.
- వ్యాయామ ఉపాధ్యాయులకు డీఎస్సీ రాత పరీక్షకు 50మార్కులు, వ్యాయామ పరీక్షలకు 30, టెట్‌కు 20 మార్కులు వెయిటెజీ ఇవ్వనున్నారు.
- పీజీటీ, ఆర్ట్, డ్రాయిండ్, క్రాఫ్ట్, ప్రిన్సిపల్‌కు వంద మార్కులకు పరీక్ష ఉంటుంది.

### షెడ్యూల్ ప్రకారం..

**రుసుము చెల్లింపు:** వచ్చే నెల ఒకటి నుంచి 15 వరకు
**ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణ:** నవంబరు1-16
**హెల్ప్‌డెస్క్ సేవలు:** వచ్చే నెల ఒకటి నుంచి జనవరి 12
**పరీక్షా కేంద్రాలకు ఐచ్ఛికాలు:** నవంబరు19-24
**ఆన్‌లైన్ నమూన పరీక్ష:** నవంబరు 17
**హాల్‌టిక్కెట్ల డౌన్‌లోడ్:** నవంబరు 29 నుంచి

### ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ

**స్కూల్‌అసిస్టెంట్లు భాషేతర:** డిసెంబరు 6, 10 తేదీల్లో
**స్కూల్ అసిస్టెంట్లు భాషలు:** డిసెంబరు11
**పోస్టుగ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు:** డిసెంబరు12, 13
**ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ, ప్రిన్సిపల్:** డిసెంబరు14, 26
**పీఈటీ, మ్యూజిక్, క్రాఫ్ట్, ఆర్ట్, డ్రాయింగ్:** డిసెంబరు 17
**భాషాపండితులు:** డిసెంబరు 27
**ఎస్జీటీ:** డిసెంబరు 28 నుంచి జనవరి 2వరకు

### ఫలితాలు ఇలా

| సబ్జెక్టు | ప్రాథమిక 'కీ' | తుది'కీ' | ఫలితాలు | మెరిట్‌జాబితా |
|---|---|---|---|---|
| స్కూల్‌అసిస్టెంట్లు | డిసెంబరు12 | డిసెంబరు18 | డిసెంబరు20 | డిసెంబరు 22 |
| పీజీటీ ,, | 14 | 20 | 22 | 24 |
| పీఈటీ,మ్యూజిక్, క్రాఫ్ట్, ఆర్ట్, డ్రాయింగ్ | 18 | 24 | 26 | 28 |
| టీజీటీ, ప్రిన్సిపల్ | 27 | జనవరి2 | జనవరి4 | జనవరి6 |
| భాషాపండితులు | 28 | జనవరి 3 | జనవరి5 | జనవరి7 |
| ఎస్జీటీ | జనవరి3 | 10 | 12 | 14 |